

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి పింగళ్‌రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్న యువకులు

## బీఆర్ఎస్‌లో చేరికలు

బీబీనగర్, నవంబర్ 21 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీనే గెలుస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి పింగళ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన శ్రీరామ్ సేన యూత్ సభ్యులు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ అక్బర్, ఉప సర్పంచ్ దస్తగిరి పాల్గొన్నారు.



బీబీనగర్ : గుర్రాలదండిలో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కుమార్తె మన్వితారెడ్డి

## బీఆర్ఎస్ ప్రచార జోరు

బీబీనగర్, నవంబర్ 21 : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కుమార్తె మన్వితారెడ్డి మంగళవారం మండలంలోని గుర్రాలదండి, నీళ్లతండా, పడమటిసోమారంలో కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మానిఫెస్టోను వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు భానోతు లాలు, తలబోయిన గణేశ్ యాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు ఆల్వ బలవంత్ రెడ్డి, ధరావత్ భిక్షపతి, నాయకులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : భూదాన్‌పోచంపల్లి మండలంలో బీఆర్ఎస్ మంగళవారం ప్రచారం జోరుగా సాగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిప్రోలు విజయలక్ష్మిశ్రీనివాస్, జడ్పీటీసీ కోట పుష్పలతామల్లారెడ్డి, శివారెడ్డిగూడెం సర్పంచ్ పీసర్ల మంజులామహిపాల్‌రెడ్డి, ఎంపీటీసీ బొక్క అమృతాధర్మారెడ్డి, యువజన విభాగం జిల్లా నాయకుడు చింతకింది కిరణ్, 13 వార్డు అధ్యక్షుడు వంగూరి పెంటయ్య, నాయకులు పగిడిమర్రి రాజు, చిట్టిప్రోలు లక్ష్మీకాంత్, బావండ్ల రాజు, సరసాని నర్సిరెడ్డి, రవీందర్‌రెడ్డి, వారాల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : శివారెడ్డిగూడెంలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ పుష్పలతామల్లారెడ్డి



భూదాన్‌పోచంపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీశ్రీనివాస్



31వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ వెంకట్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు

# ప్రతిపక్షాల డిపాజిట్లు గల్లంతు కావాలి

- సీఎం కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం
- మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి
- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- భువనగిరి మండలంలో ఎన్నికల ప్రచారం



రామచంద్రాపురంలో ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 21 : రానున్న ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు డిపాజిట్లు గల్లంతు కావాలని, ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని ముస్త్యాలపల్లి, రామచంద్రాపురం, పెంచికల్‌పహాడ్, హన్మాపురం, మన్నెవారిపంపు, వడపర్తిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ ముందుకుసాగుతుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పథకాలకు రూపకల్పన చేసి ప్రజలకు అందించనున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న ప్రజారంజక పాలనతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. భువనగిరి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి మరెక్కడా లేదని, భవిష్యత్‌లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, రైతు బంధు సమితీ జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్, జడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జనగాం పాండు, నీల ఓంప్రకాశ్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ కంచి మల్లయ్య, జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, అతికం లక్ష్మీనారాయణగౌడ్, ఎడ్ల సత్తిరెడ్డి, నల్లమాసు రమేశ్‌గౌడ్, బల్గూరి మధుసూదన్‌రెడ్డి, కేశవపట్నం రమేశ్, అబ్బగాని వెంకట్‌గౌడ్, సిలువేరు యేసు, సిలువేరు మధు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.


# దళితుల సమగ్రాభివృద్ధే సీఎం కేసీఆర్ సంకల్పం

- దేశానికే ఆదర్శం దళితబంధు
- ఓటు బ్యాంకు రాజకీయం చేస్తున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి
- ఎమ్మెల్యే, బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి
- కేసీఆర్ సర్కారుకే దళితుల మద్దతు
- టీఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి
- రాయగిరిలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న టీఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 21 : దళితులు ఉన్నతస్థాయిలో స్థిరపడి ఆత్మ గౌరవంతో జీవిస్తే చూడాలనుకున్న గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని రాయగిరి ఏకే ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన దళితుల ఆత్మీయ సమ్మేళనంలో టీఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగతో కలిసి పాల్గొని మాట్లాడారు. గత పాలకులు దళితులపై చిన్నచూపు చూశారని, దళితుల అభ్యున్నతికి ఏ పథకం తీసుకురాలేదన్నారు. తెలంగాణ ఏర్పాటు తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులను అక్కున చేర్చుకొని ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారన్నారు. దళితులను ఉన్నత స్థాయిలో చూడలన్న ఆలోచనతో వారు అడగకముందే దళిత బంధు పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఏ రోజు కూడా దళితులను అదుకోని కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు దళితుల ఓట్ల కోసం నీచ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. భువనగిరి నియోజకవర్గంలో దళిత బంధు కోసం రూ.110 కోట్లు మంజూరయ్యాయని, మరిన్ని నిధుల కోసం సీఎంని అడిగి తీసుకొద్దామనుకున్న సమయంలో ఎన్నికల కోడ్ వచ్చినట్లు తెలిపారు. ఎన్నికల తరువాత అర్హులైన ప్రతీ దళితునికి దళిత బంధు అందించే బాధ్యత తనది అని హామీ ఇచ్చారు. ప్రతిపక్షాల మాయ మాటలు విని ఆగం కావొద్దని, కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు చిలుకమారి గణేష్‌మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల శంకర్‌మాదిగ, నాయకులు నాగారం అంజయ్య, సురుపంగ సుగుణ, బొడ్డు కిషన్, బొట్ల యాదగిరి, గంగారం రమేశ్, మంచాల నరహరి, బీఆర్ఎస్ మండల, పట్టణాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు జనగాం పాండు, ఏవీ కిరణ్‌కుమార్, నీల ఓంప్రకాశ్‌గౌడ్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న దళితులు

### దేశానికే ఆదర్శం దళిత బంధు

- ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం దేశానికే ఆదర్శమని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు. దళిత ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా ఆయన మాట్లాడుతూ దళితులను ఆర్థికంగా, రాజకీయంగా ఉన్నత స్థాయికి తీసుకురావాలనే సంకల్పం కలిగిన గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. 125అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించడంతో పాటుగా సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి ఆదర్శప్రాయుడిగా పేరు తెచ్చుకున్నారని చెప్పారు. దళిత వ్యతిరేక శక్తులను ఓటుతో చిత్తుగా ఓడించాలని, దళితుల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.